క్లుప్తంగా

సమావేశాల కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

అర్వపల్లి : ఎంసీపీఐయూ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు ఈ నెల 4, 5, 6 తేదీల్లో నర్సంపేటలో జరుగుతాయని ఎంసీపీఐయూ డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య కోరారు. ఎంసీపీఐయూ ప్లీనరీ సమావేశాల సందర్భంగా ఈ నెల 4న నర్సంపేటలో భారీ బహిరంగసభ జరుగుతుందని, ఈ సభకు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్, రాష్ట్ర నాయకులు హాజరవుతారని చెప్పారు. సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏశబోయిన సుధీర్, వేముల పెదనర్సయ్య, బుగ్గయ్య, వెంకటేష్, మల్లేష్, శతకోటి కోటేష్, నాని, మహేష్ పాల్గొన్నారు.

సుమన్ యువసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న లక్ష్మణరావు

భానుపురి : పట్టణంలో బాటసారులకు ఏడు సంవత్సరాలుగా చలివేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్న సుమన్ యువసేన తన సేవలను మరింత విస్తృతపరచాలని మాజీ కౌన్సిలర్ రంగినేని లక్ష్మణరావు అన్నారు. బుధవారం పట్టణంలోని కోర్టు చౌరస్తాలో సుమన్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రం వద్ద బాటసారులకు మజ్జిగ పంపిణీ చేసి మాట్లాడారు. ఎండాకాలంలో ప్రజల దాహార్తిని తీర్చే లక్ష్యంతో చలివేంద్రం ఏర్పాటు చేయడమే కాకుండా మజ్జిగను పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. పట్టణంలోని స్వచ్ఛంద సంస్థలు సుమన్ యువసేనను ఆదర్శంగా తీసుకొని మరిన్ని సేవలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుమన్ యువసేన జిల్లా అధ్యక్షుడు గుండా వెంకన్న, సభ్యులు గోపారపు రాజు, శ్రీనివాస్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి



తిరుమలగిరిలో జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న కడెం లింగయ్య

తిరుమలగిరి : కార్మికులంతా తమ సమస్యల పరిష్కారం కోసం సిద్ధం కావాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య కోరారు. బుధవారం సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మిక చట్టాలను కాలరాస్తున్నాయని అన్నారు. కార్మికులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, దళిత బంధులాగా కార్మిక బంధు ప్రవేశ పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి పానుగంటి శ్రీనివాస్, నలుగూరి రమేష్, రంగు వెంకన్న, కారుపోతుల మల్లేష్, యాదగిరి, సోమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



ఇమ్రాన్‌తో హఫీజ్

తిరుమలగిరి : రాష్ట్రంలో మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కేసీఆర్ మోసం చేశారని, రాష్ట్రంలో నెలకొన్న మైనార్టీల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ తుంగతుర్తి నియోజకవర్గ చైర్మన్ ఎండీ.హఫీజ్ తెలిపారు. మైనార్టీల సమస్యలపై ఆలిండియా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం చైర్మన్ ఇమ్రాన్‌ప్రతాప్‌గడికి బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హఫీజ్ మాట్లాడారు. రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు ల్యాండ్‌లను పరిరక్షించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మైనార్టీలందరూ కృషి చేయాలని కోరారు. మైనార్టీల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని తెలిపారు.

తుల్జాభవాని ఉత్సవాలు

గరిడేపల్లి : మండలంలోని శీత్లాతండా గ్రామంలో బుధవారం తుల్జాభవాని ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుల్జాభవానికి వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకటరమణారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీరిని ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

నిధులు విడుదల.. పనుల్లో జాప్యం

- మున్సిపల్ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి నిధులు మంజూరు
- ఏడాది దాటుతున్నా కనీసం ప్రారంభంకాని పనులు



మున్సిపల్ కార్యాలయం భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే (ఫైల్)



తిరుమలగిరిలో ఇరుకు గదుల్లో కొనసాగుతున్న మున్సిపల్ కార్యాలయం

తిరుమలగిరి : మున్సిపాలిటీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరై సంవత్సరం గడుస్తున్నా పనులు మాత్రం ఇంకా ప్రారంభానికే నోచుకోలేదు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తిరుమలగిరి మున్సిపాలిటీ పరిస్థితి నెలకొన్నది. తిరుమలగిరి, మాలిపురం, అనంతారం మూడు గ్రామ పంచాయతీలు కలిసి 2018 ఆగస్టు 2వ తేదీన తిరుమలగిరి మున్సిపాలిటీగా ఏర్పడింది. మున్సిపాలిటీ ఏర్పడి 5 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటి వరకు అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉందని చెప్పవచ్చు.

పాత భవనంలోనే కార్యాలయం..

నూతనంగా మున్సిపాలిటీ ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా మున్సిపాలిటీ కార్యాలయం మాత్రం పాత గ్రామ పంచాయతీ భవనంలోనే కొనసాగుతుంది. మున్సిపాలిటీ ఏర్పడటంతో అదనపు సిబ్బంది, నిధులు పెరిగాయి. కానీ కార్యాలయాన్ని పాత భవనం, ఇరుకు గదుల్లోనే నిర్వహిస్తున్నారు. ఫలితంగా వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు సైతం ఇబ్బందులు పడుతున్నారు. నూతన మున్సిపాలిటీ భవన నిర్మాణానికి సంవత్సరం క్రితం రూ.5 కోట్లు మంజూరయ్యాయి. సూర్యాపేట–జనగామ ప్రధాన రహదారి పక్కన గణేష్ ఆలయం ఎదుట ఉన్న స్థలంలో మున్సిపాలిటీ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించాలని స్థలాన్ని ఎంపిక చేశారు. రెండు నిర్మాణాలకు టెండర్లు సైతం పూర్తయ్యాయి. భవన నిర్మాణం పనులు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు.

మార్కెట్ యార్డులో ఇంటిగ్రేటెడ్ మార్కెట్..

మున్సిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులను కేటాయించింది. మొదటగా మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలోనే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించాలని టెండర్లు పిలిచినా అక్కడ పనులు ప్రారంభం కాలేదు. నిర్మాణానికి కాంట్రాక్టర్ ముందుకు రావడంతో పనులు అక్కడే నిలిచిపోయాయి. ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మించాలని, మార్చి 9న కలెక్టర్, స్థానిక శాసన సభ్యుడు స్థలాన్ని పరిశీలించారు. కానీ పనులు ఎప్పుడు ప్రారంభం అవుతాయోనని ఎదురుచూడాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపాలిటీ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పనులు ప్రారంభమవుతాయి



మున్సిపాలిటీ భవన నిర్మాణానికి త్వరలోనే పనులు ప్రారంభమవుతాయి. ఇంటిగ్రేటెడ్ మా ర్కెట్ నిర్మాణానికి టెండర్లు పూర్తయిన తరువాత పనులు జరుగుతాయి.

– దండు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్

యువత క్రీడల్లో రాణించాలి



క్రికెట్ కిట్లను బహూకరిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

నాగారం : గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తన నివాసంలో ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగారం బంగ్లాకు చెందిన యూత్‌క్లబ్ సభ్యులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. క్రీడాకారులు క్రీడాసామగ్రిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, బీఆర్‌ఎస్ నాయకులు గుంటకండ్ల ముకుందారెడ్డి, బయ్యం వెంకన్న, కన్నెబోయిన అంజయ్య, సతీష్, బెల్లి నరేష్, గుంటకండ్ల ప్రవీణ్‌రెడ్డి, భార్గవ్, శ్రీకాంత్, నరేందర్‌రెడ్డి, శశి, శ్రీను, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

4న టీజేఎస్ రాష్ట్ర ప్లీనరీ



ప్రచారం చేస్తున్న నాయకులు

ఆత్మకూరు (ఎస్) : తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధనకు సూర్యాపేట వేదికగా మరో ఉద్యమ నిర్మాణంలో భాగంగా ఈ నెల 4న నిర్వహించే తెలంగాణ జన సమితి రాష్ట్ర మూడవ ప్లీనరీని విజయవంతం చేయాలని ఆ పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు కొల్లు కృష్ణారెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రచారం చేశారు. ఎంతోమంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు, పోరాటాలతో సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ అన్ని విధాలుగా మోసం చేశారన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను మరో పోరాటం చేసి కాపాడుకోవాలని అన్నారు. ప్లీనరీకి ప్రజలు, విద్యావంతులు, ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కోఆర్డినేటర్ జాటోత్ శ్రీను నాయక్, మండల యూత్ అధ్యక్షుడు యాకూబ్ రెడ్డి, సైదులు, బద్రి, శివమణి, శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

యాగయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలి



సభలో మాట్లాడుతున్న కోటేశ్వర్‌రావు

అర్వపల్లి : పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన యాగయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కోటేశ్వర్‌రావు అన్నారు. జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల సీనియర్ నాయకుడు పోలెబోయిన యాగయ్య 2వ వర్ధంతి సభను మంగళవారం రాత్రి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యాగయ్య స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. యాగయ్య సారా వ్యతిరేక ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడంతో పాటు పేదల పక్షాన నిలిచి వారి సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పని చేశాడని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. ఈ సభకు ముందు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి గ్రామానికి చెందిన అమరవీరులు యాగయ్యతో పాటు బ్రహ్మచారి, వడకాల సోమన్న, వల్లాల సోమన్న, ఎల్లంల వెంకన్న చిత్రపటాలకు నివాళులర్పించారు. డివిజన్ కమిటీ సభ్యుడు పోలెబోయిన పెదలింగయ్య అధ్యక్షతన జరిగిన సభలో న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మండారి డేవిడ్‌కుమార్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి, ఆర్.జనార్దన్, న్యాయవాది కె.ధర్మార్జున్, జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, బొడ్డు శంకర్, కె.సైదులు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, వడకాల బయ్యన్న, లింగన్న, మధూకర్, సంపెట కాశయ్య, ఎ.వెంకట్‌రెడ్డి, కె.సైదులు, ఉదయగిరి, సంజీవ్, భరత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు



రైస్‌మిల్లు వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

నాగారం : ధాన్యం దిగుమతుల్లో రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. మండల పరిధిలోని పస్తాల శివారులో ఉన్న రైస్ మిల్లులో మిల్లర్లు ధాన్యం దిగుమతుల్లో కొర్రీలు పెడుతుండటంతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. లక్ష్మాపురంలోని ఐకేపీ నుంచి మూడు లారీల ధాన్యాన్ని రైస్‌మిల్లుకు తరలిస్తే.. మిల్లర్లు నాణ్యతలేదని దిగుమతి చేసుకునేందుకు నిరాకరించారని అన్నారు. ఈ విషయాన్ని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. దీంతో అధికారులు వెంటనే స్పందించి ధాన్యాన్ని మరో మిల్లుకు తరలించేందుకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని చెప్పినా, మిల్లర్లు మాత్రం దిగుమతి చేసుకోకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా తరుగు పేరుతో కోతలు విధిస్తూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. ధాన్యం దిగుమతుల్లో మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేస్తే బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు దేశగాని నర్సయ్య, శాగంటి అంజయ్య, శాగంటి సత్తయ్య, గుగులోతు మోతిలాల్, శాగంటి శ్రీను, యాదగిరి, అంజయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మారోజు వీరన్నకు ఘన నివాళి



మారోజు వీరన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీయూఎస్ఐ నాయకులు

తుంగతుర్తి : వర్గకుల పోరాట సిద్ధాంతకర్త మారోజు వీరన్న 24వ వర్ధంతి వేడుకలను మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో సీపీయూఎస్ఐ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మారోజు వీరన్న విగ్రహానికి సీపీయూఎస్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి లింగయ్య పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. మారోజు వీరన్న ఏర్పాటు చేసిన కులవర్గ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. భౌగోళిక తెలంగాణ కాదు సామాజిక తెలంగాణ కావాలని.. నాడు ఉద్యమాలు చేసి ఆంధ్ర పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఘనత వీరన్నదే అన్నారు. మారోజు వీరన్న చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయూఎస్ఐ నాయకులు పూసపల్లి భిక్షం, మట్టపల్లి యాదయ్య, ఎర్ర సత్యం, కొత్తగట్టు మల్లయ్య, తన్నీరు రాంప్రభు, పత్తేపురం యాదగిరి, మల్లయ్య, పానుగంటి శ్రీనివాస్, రాకేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం ఎగుమతిలో జాప్యం



కొమ్మాలలో ఎగుమతి కావాల్సిన ధాన్యం

అర్వపల్లి : యాసంగి సీజన్‌కుగాను ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి కావొస్తున్నప్పటికీ లారీల కొరతతో ధాన్యం బస్తాల ఎగుమతిలో తీవ్ర జాప్యం జరుగుతుంది. కాంటాలైన ధాన్యం రోజుల తరబడి కేంద్రాల్లోనే ఉండిపోతుంది. దీంతో రైతులు ధాన్యం అమ్ముకొని కూడా ఇక్కట్ల పాలవుతున్నారు. కొన్ని రోజులుగా లారీల కొరత ఏర్పడింది. దీంతో రైతులు కాంటాలైన ధాన్యం ఎగుమతి అయ్యే వరకు కేంద్రాల్లోనే నిరీక్షిస్తున్నారు. జాజిరెడ్డిగూడెం మండలంలో 21ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 5.40 లక్షల బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో ఇంకా కేంద్రాల్లోనే 21,295 బస్తాల ధాన్యం వారం రోజుల నుంచి ఉంటుంది. కాంటాలైన ధాన్యం బస్తాలు ఎగుమతి కాకపోవడంతో మిగిలిన ధాన్యాన్ని కాంటాలు పెట్టడానికి నిర్వాహకులు ముందుకు రావడం లేదు. ఈ కాంటాలైన ధాన్యాన్ని వెంటనే ఎగుమతి చేసి కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నదాతలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జకు వినతిపత్రం అందజేస్తున్న మచ్చ నర్సయ్య తదితరులు

అర్వపల్లి : ఎస్సీ, ఎస్టీ గురుకుల విద్యాలయాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సాంఘిక సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ రాహుల్ బొజ్జకు మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం(పీపీఎల్) రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నర్సయ్య బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సయ్య అర్వపల్లిలో విలేకరులతో మాట్లాడారు. గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ గురుకులాలకు శాశ్వత సెక్రటరీని నియమించాలన్నారు. గురుకులాలకు నూతన భవనాలను నిర్మించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీపీఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడిగడ్డ పూలేందర్, రాష్ట్ర కార్యదర్శి గద్దం గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఇళ్ల నిర్మాణం పూర్తి

- అడివెంల గ్రామంలో ఇరవై ఐదు ఇళ్లు
- రూ.1.60కోట్ల వ్యయంతో పనులు
- త్వరగా పంపిణీ చేయాలని గ్రామస్తుల వినతి



కొత్తగా నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో అడివెంల గ్రామంలో 2019 సెప్టెంబర్ 14న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. నిధుల లేమి తదితర కారణాలతో 33నెలలుగా సాగిన పనులు చివరకు పూర్తయ్యాయి. జాజిరెడ్డిగూడెం మండలంలో మొట్టమొదటగా ఈ ఒక్క గ్రామంలోనే రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణ పనులు మొదలయ్యాయి. సుమారు రూ.1.60కోట్లతో 25ఇళ్లు నిర్మించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చొరవ తీసుకొని ఇళ్ల నిర్మాణానికి కావల్సిన బడ్జెట్‌ను విడుదల చేయించి పనులను పూర్తి చేయించారు. వారంరోజుల కిందట ఇళ్లకు రంగులు వేయడం, ఇళ్లపైన వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం, శానిటేషన్ పనులు పూర్తి చేశారు. ఈ ఇళ్ల ఎదుట సీసీరోడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అయితే వీటి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాల్సి ఉంది. పేదలకు ఈ ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అర్హులకు పంపిణీ చేయాలి



అడివెంల గ్రామంలో పేదల కోసం 25 రెండు పడకగదుల ఇళ్లను మంజూరు చేశారు. వాటి పనులు కూడా పూర్తయ్యాయి. అధికారులు అర్హులైనవారిని గుర్తించి ఇళ్ల పంపిణీ చేపట్టాలి.

– చిర్రబోయిన వెంకన్న, అడివెంల

పనులు పూర్తి చేయించాం



అడివెంల గ్రామంలో 25రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేయించాం. అయితే బడ్జెట్ విడుదలలో కొంత జాప్యం జరగడంతో సకాలంలో పనులు పూర్తి చేయించలేకపోయాం. ప్రస్తుతం ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనతోపాటు అన్ని పనులు పూర్తి చేయించాం.

– డి.యుగందర్, ఆర్‌అండ్‌బీ, ఏఈఈ

గడువు పొడిగించాలి

పెన్‌పహాడ్ : గీత కార్మికులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న గీత బీమా పథకం దరఖాస్తు గడువును పొడిగించాలని సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బీమా పథకం వివరాలను అధికారులు పూర్తిస్థాయిలో వివరించకపోవడంతో అవగాహన లేక చాలా మంది దరఖాస్తు చేసుకోలేదని తెలిపారు. దరఖాస్తు గడువును పొడిగించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సైదులు, ఉపాధ్యక్షుడు అబ్బగాని కాశయ్య, బోడ సైదులు, బోడ పరశురాములు, శనగాని రాంబాబు, గోనుగుంట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌వైజర్ వేధింపులు ఆపాలి

భానుపురి : అంగన్‌వాడీ టీచర్లపై సూపర్‌వైజర్ వేధింపులు ఆపాలని అంగన్‌వాడీ టీచర్లు బుధవారం జిల్లా కేంద్రంలోని ఐసీడీఎస్ అర్బన్ కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. సూపర్‌వైజర్ కొంతకాలంగా అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్లను పని ఒత్తిడితోపాటు మానసిక ఆందోళనకు గురి చేస్తోందన్నారు. అనంతరం సూర్యాపేట సీడీపీఓను కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంపటి గురూజీ, గుండగాని సుజాత, బంగారు పద్మ, ప్రభావతి, బాణాల పద్మ, జ్యోతి, లోకేశ్వరి, శ్రీలత, ప్రవీణ, శశికళ, తంతెనపల్లి సుజాత, భరణి, పద్మ, నాగరాణి, రమాదేవి, చంద్రకళ, శారద, సరిత, సావిత్రి పాల్గొన్నారు.

రాష్ట్ర కమిటీ సభ్యుడిగా జ్ఞానసుందర్



అర్వపల్లి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యుడిగా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జ్ఞానసుందర్ మాట్లాడారు. ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ కృషివల్లె ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని చెప్పారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. తనను వేడుకల కమిటీ రాష్ట్ర సభ్యుడిగా నియమించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

ఆత్మకూర్ (ఎస్) : ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఆవు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కందగట్ల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎల్లబోయిన సత్తయ్య తన ఆవును మేత కోసం వదిలిపెట్టారు. మేత కోసం వెళ్లిన ఆవు గ్రామ శివారులో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది.

దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి



తుంగతుర్తి : మాట్లాడుతున్న తాటికొండ సీతయ్య



నూతనకల్ : మాట్లాడుతున్న ఎండీ జమీరుద్దీన్

తుంగతుర్తి : ఈ నెల 2 నుంచి 26వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ గత 9ఏళ్ల నుంచి అందించిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో ప్రజలు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, గోపగాని రమేష్, శ్రీనివాస్, రవికుమార్, శ్రీను పాల్గొన్నారు.

నూతనకల్ : తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 2 నుంచి 22వరకు నిర్వహించే దశాబ్ది వేడుకల్లో వీఆర్‌ఏలు పాల్గొని విజయవంతం చేయాలని తహసీల్దార్ ఎండీ జమీరుద్దీన్ కోరారు. బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్‌ఏలకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రతి రోజు నిర్వహించే కార్యక్రమాలకు విధిగా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ దేవి, వీఆర్‌ఏలు ఎండీ జహంగీర్, నాగేశ్వర్‌రావు, భిక్షంరెడ్డి, సుధాకర్, సతీష్, ఇద్దప్ప, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశం

అర్వపల్లి : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశాన్ని గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కతురోజు ఉమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు హాజరుకావాలని కోరారు. 2 నుంచి 22 వరకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ సుశీల

తుంగతుర్తి : మండల పరిధిలోని సంగెం గ్రామం నుంచి కొత్తతండా వరకు నిర్మించే ఫార్మేషన్ రోడ్డు పనులను బుధవారం సర్పంచ్ ఏశమల్ల సుశీల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సహకారంతో సీడీపీ నిధులు రూ.10లక్షలతో సంగెం గ్రామం నుంచి కొత్తతండా వరకు ఫార్మేషన్ రోడ్డు పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కలకోట్ల ఎలెజర్, ఉపసర్పంచ్ జటంగి అనిత లింగయ్య, బీఆర్‌ఎస్ నాయకులు మాల్యాల రాములు, ఏశమల్ల సృజన్, ఉప్పుల వెంకట్‌రెడ్డి, ఇరుగు నాగేష్, కె.మధుసూదన్‌రెడ్డి, కలకోట్ల మల్లేష్, కొణతం నాగిరెడ్డి, గుంజ విజయ్, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, రామచంద్రు, మల్లయ్య, లింగయ్య, బాలరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

దేవతల విగ్రహాలు, ధ్వజస్తంభానికి జలాభిషేకం



జలబిందెలు ఎత్తుకెళ్తున్న మహిళలు



ధ్వజస్తంభానికి జలాభిషేకం చేస్తున్న మహిళలు

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిధిలోని దూపహాడ్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర పరమేశ్వర దుర్గాభవాని ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన వేడుకలు బుధవారం వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా దేవతామూర్తుల విగ్రహాలను గ్రామంలోని పుర వీధుల గుండా ఊరేగించారు. గ్రామస్తులు జలబిందెలతో భారీగా తరలివచ్చి ధ్వజస్తంభానికి పసుపు, కుంకుమతో జాలాభిషేకం నిర్వహించారు. నేడు విగ్రహాల ప్రతిష్టాన నిర్వహించనున్నారు.

ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో గత ప్రభుత్వం పేదల కోసం ఇళ్ల స్థలాన్ని కొనుగోలు చేసి 20 ఏళ్లు గడుస్తుందని అన్నారు. ఇళ్ల పట్టాలు ఇచ్చినా నేటికీ లేఅవుట్ చేయకపోవడంతో పంపిణీ జరగలేదన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని, ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షల చొప్పున ఇవ్వాలని కోరారు. ఆయనతోపాటు సీపీఎం నాయకులు కండె భిక్షం, గుడపూరి వెంకటేశ్వర్లు, మొల్కపురి పుల్లయ్య, పద్మ, స్వరూప, మహేష్, వీరయ్య, యాదమ్మ ఉన్నారు.

జనార్దనాచారి సేవలు అభినందనీయం

నడిగూడెం : జనార్దనాచారి సేవలు అభినందనీయమని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మన్నెం సోమయ్య అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన జనార్దనాచారిని బుధవారం కళాశాలలో ఘనంగా సన్మానించారు. అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పిచ్చిరెడ్డి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.